భూసేకరణ, నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం తిరుపతి కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జాతీయ రహదారి భూసేకరణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి వర్చువల్ విధానంలో నేషనల్ హైవే పిడిలు, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు రామ్మోహన్, కిరణ్మయి, భాను ప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారులు నిర్మాణాలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. జిల్లాలో నిర్మితమవుతున్న పలు ప్రాజెక్టులు, జాతీయ రహదారుల సేకరణకు సంబంధించి పనులను ప్రాధాన్యత తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు.

2 లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 19, మార్చి 2025 8 పేజీలు

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న

మెడికల్ షాప్ యాజమాన్యం

- కాలం చెల్లని టాబ్లెట్ జోరుగా అమ్మేస్తున్నారు
- టాబ్లెట్స్ కొనుగోలులో తస్మాత్ జాగ్రత్త..!!

విశాలాంధ్ర - పుత్తూరు: పుత్తూరు పట్టణంలోని కొన్ని మెడికల్ షాపుల్లో కాలం చెల్లిన టాబ్లెట్స్ ను విక్రయిస్తున్నారని ఫిర్యాదు లు వస్తున్నాయి. ప్రధానంగా మెడికల్ షాపుల్లో ఉన్న టాబ్లె ట్స్ - ఎక్స్ పైరి పరిశీలన వ్యవ హారాలు గత కొద్దిరోజు లుగా అటకెక్కిందని స్థానికులు వాపో తున్నారు. అత్యవసర సమయా ల్లో వాడే టాబ్లెట్స్‌లో కాలం చెల్లినివి ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు గతకొద్ది రోజు లుగా డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు మరిచిపోయారని, నెలనెలా వారికి ఎంతో ఎంతో తప్పకుం డా చేరిపో తుండడం వల్ల తని ఖీల వ్యవహారాలు ఆటకెక్కిం దని జోరుగా ప్రచారంలో ఉంది. ఇక నిబంధన ప్రకారం మెడికల్ షాపుల్లో కనీస విద్యార్హత(ఫార్మసీ) లేనివారు

2 లో

బెల్టు జోరు..

మందు బాబులు బేజారు..!

- విచ్చలవిడిగా బెల్టు షాపులు
- మండలంలో మద్యం పరవళ్లు తొక్కుతోంది
- మద్యం ప్రియుల జేబులకు తూట్లు
- గ్రామగ్రామాన బెల్టు దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి

విశాలాంధ్ర - గుడిపాల: గుడిపాల మండలంలో బెల్ట్ షాపులకు కొదవేలేదు మద్యం షాపులు ఉన్నా లేకపోయినా బెల్ట్ షాపులు ఉదయం నాలుగు గంటల నుండి పగలు రాత్రి తేడా లేకుండా కొనసాగుతున్నాయి, ప్రభుత్వం ద్వారా నడిచే మద్యం షాపులు నిర్ణిత సమయంలో కొనసాగుతున్నాయి, కానీ మండలంలోని పలు గ్రామాలలో బెల్ట్ షాపులు పగలు రాత్రి తేడా లేకుండా మద్య అమ్మకాలు కొనసాగిస్తున్నాయి. ఎక్సైజ్ అధికారుల కనుసన్నలోనే మద్యం దుకాణదారులు బెల్టుషాపులను నిర్వహిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సాక్షత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరిస్తున్నప్పటికీ

2 లో

రీఓపెన్‌పై ప్రత్యేక దృష్టి

అర్జీలకు సంతృప్తి స్థాయిలో పరిష్కారించాలి

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆం ఎస్)లో వచ్చిన అర్జీలను రీఓపెన్ కు తవు లేకుండా ప్రత్యేక దృష్టి తో చూడా లని, గడువులోగా సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపా లని సంబంధిత జిల్లా అధి కారులను జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం తిరు పతి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)పై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా రెవెన్యు అధికారి నరసింహులు, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు (పిజిఆర్ఎస్) అధిక ప్రాదాన్యత ఇస్తుందని, అర్జీలకు సంతృప్తి స్థాయిలో నాణ్యమైన పరిష్కారం చూపాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను ప్రణాళిక బద్ధంగా సంబంధిత అధికారులు

తరువాయి 2లో

దొంగల ముఠా అరెస్ట్

- 35 లక్షలు విలువచేసే బంగారు వెండి ఆభరణాలు స్వాధీనం
- జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ వెల్లడి

విశాలాంధ్ర - చిత్తూరు: రాష్ట్రంలో పలు జిల్లాల్లో దోపిడీకి పాల్పడుతున్న దొంగలు ముఠాను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 35 లక్షల విలువచేసే బంగారు వెండి ఆభరణాలతో పాటు రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ గెస్ట్ హౌస్‌లో ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల పూతలపట్టు మండల పరిధిలో ద్విచక్ర వాహనాలు చోరీ అయినా నేపథ్యంలో ఈ కేసు దర్యాప్తులో భాగంగా సోమవారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పూతలపట్టు మండలం పి కొత్తకోట పాత రోడ్డు వద్ద సంతరిస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు.

తరువాయి 2లో

బెల్ట్ జోరు.. మందు బాబులు బేజారు..

(మొదటి పేజీ తరువాయి) స్థానిక అధికారులు బేఖాతరు చేస్తున్నారు. కొంతమంది కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం నడుపుతున్నారు, మద్యం ప్రియుల బలహీనతను ఆసరాగా చేసుకుని వ్యాపారాలు సాగిస్తున్నారు. మందుబాబులు మద్యంతో తూగుతుంటే అధికారులు లంచాల మత్తులో జోగుతున్నారు. గ్రామాలలో పలువురు అధికారుల అండదండలతో బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి, బెల్టుషాపు నిర్వాహకులు అక్రమంగా (50-100) లాభార్జన పొందుతు న్నారు. కట్టడి చేయవలసిన ఎక్సైజ్ శాఖ మాత్రం నామ మాత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటూ ఇరువైపులా మామూలు పొందుతున్నట్లు సమాచారం ఇప్పటికైనా బెల్ట్ షాపులపై చర్యలు ఉంటాయో లేదో వేచి చూడాల్సిన అవసరం ఉంది.

భూసేకరణ, నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి) దీనికి సంబంధించి రెవెన్యూ డివిజన్ అధికారులు, తాసిల్దారులు, జాతీయ రహదారుల అధికారులతో సమన్వయంతో జాతీయ రహదారి భూసేకరణ పనులు త్వరిత గతిన పూర్తికావడానికి ప్రణాళికను పూర్తి చేయాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణ పనులు పురోగతి ఉన్న రహదారి విస్తరణ పనులకు కూడా వేగంగా చర్యలు తీసుకోవాలని భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ పనులలో సంబంధిత ఆర్డీవోలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భూసేకరణ పెండింగ్ అవార్డు సంబంధించిన పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన ఎటువంటి అలసత్వం లేకుండా వెంటనే పనులు పూర్తయ్యేలా రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎన్హెచ్ అధికారులు సమన్వయంతో నిర్దేశించుకున్న గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైల్వే ప్రాజెక్టులు నడికుడి శ్రీకాళహస్తి ప్రాజెక్ట్ కు సంబంధించిన భూ సేకరణ పనులు పూర్తయ్యేలా ఆర్డీఓలు, తాశిల్దార్ లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తిరుపతి రేణిగుంట బైపాస్ సంబంధించిన పెండింగ్ భూ సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి, నెల్లూరు, చెన్నై నేషనల్ హైవే పీడీలు తిరుపతి వెంకటేష్, ఎంకె చౌదరి, రవీంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్న మెడికల్ షాప్ యాజమాన్యం

(మొదటి పేజీ తరువాయి) కూడా షాపుల్లో చౌరబడి మందులు విక్రయిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు అవసరమైన రెండు మూడు ఒకే రకం టాబ్లెట్స్ అడిగితే... తుంటలు తుంటలుగా కట్ చేసి చేతుల్లో పెడుతున్నారు వాటికి ఎక్స్ పైరి అడిగితే... నిర్లక్ష్యపు సమాధానాలు, ఎక్స్పైరీ ఉంది చెప్పి పంపిస్తున్నారు.

రీఓపెన్‌పై ప్రత్యేక దృష్టి!

(మొదటి పేజీ తరువాయి) పరిష్కారం చూపాలన్నారు. క్షేత్ర స్థాయిలో స్వయంగా వెళ్లి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులో పుపరిష్కరించాలన్నారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. ఎండార్స్మెంట్లను జాగ్రత్తగా అప్లోడ్ చేయాలని తెలిపారు. సరైన పరిష్కారం చూపగలిగితే రీ ఓపెన్ కేసుల సంఖ్య తగ్గుతుందని తెలిపారు. పదే పదే రీ ఓపెన్ అవుతున్నా కేసులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అర్జీదారులు వారి సమస్యకు పరిష్కార దిశగా గ్రీవెన్స్ రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీదారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీలు ఎక్కువ శాతం బియాండ్ ఎస్ఎల్ కు వెళ్లకుండా రోజువారీగా ఓపెన్ చేసుకోవాలని తెలిపారు. పి4 సర్వే ప్రక్రియలో భాగంగా ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్ లు ప్రత్యేక దృష్టి పెట్టి వెనుకబడిన గ్రామాలలో సర్వే ప్రక్రియ ను త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమములో భాగంగా సిసి రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా సంబంధిత పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వే ప్రక్రియ ను వేగవంతం చేయాలని అన్నారు. ఈ నెల 24, 25 వ తేదీలలో కలెక్టర్లు కాన్ఫరెన్స్ జరగనున్న నేపథ్యంలో జిల్లా ప్రగతి పైన సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిపిఒ సుశీలా దేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోస్మాండ్, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్, డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త నిర్వహణ కేంద్రంలో అన్ని ప్లాంట్లు పనిచేయాలి

పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక వాహనాలు - కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర –తిరుపతి : నగరంలో సేకరించిన చెత్త నిర్వహణ కోసం తూకివాకం వద్ద ఏర్పాటు చేసిన అన్ని ప్లాంట్లు వందశాతం పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో సేకరించిన తడి, పొడి చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలు, మురుగునీటి నిర్వహణ కోసం తూకివాకం వద్ద చెత్త నిర్వహణ కేంద్రం ను మంగళవారం కమిషనర్ తనిఖీ చేసారు. ట్రాన్స్ఫర్ స్టేషన్ నుండి, హోటల్స్ నుండి ఎంత చెత్త సేకరిస్తున్నారు, భవన నిర్మాణ వ్యర్థాలను ఎలా నిర్వహణ చేస్తున్నారనే విషయాలను అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరిస్తే ఇక్కడ నిర్వహణ సులభం అవుతుందని విషయాలను ప్రజలకు వివరించాలని అన్నారు. అలాగే హోటల్స్ వేస్ట్ నుండి గ్యాస్ తయారు చేసే పరిమాణం పెంచాలని అన్నారు. భవన నిర్మాణ వ్యర్థాల ద్వారా పేవర్ బ్లాక్స్ తయారీ పెంచాలని అన్నారు. మురుగునీటి శుద్ధి కేంద్రం బాగా నిర్వహించాలని అన్నారు. ఈ చెత్త నిర్వహణ కేంద్రాన్ని అధికారులు పరిశీలించి వందశాతం పనిచేసేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. నగరంలో పారిశుద్ధ్యం మరింత మెరుగ్గా చెప్పట్టేందుకు 1.98 కోట్లతో రెండు స్వీపింగ్ యంత్రాలు కొనుగోలు చేశామని, ఏజి అండ్ పి సంస్థ వారు మూడు గ్యాస్ ఆధారిత ఆటోలను విరాళంగా ఇచ్చారని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, డి. ఈ. రమణ, తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రతి నియోజకవర్గంలో సర్వే జరుగుతున్నదని, దీనికి ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు కావాలని టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ కోరారు. శ్రీకాళహస్తి పట్టణ మున్సిపల్ కార్యాలయం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు ఐదు సచివాలయాలకు సంబంధించి సచివాలయ సిబ్బంది. సచివాలయ పరిధిలోని ప్రజలతో %ూ%4 (ప్రభుత్వం ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యము) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న పట్టణ అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంతో దూర దృష్టితో విజన్ 2020 కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. తద్వారా కొంతమంది ఆర్థికంగా అభివృద్ధి చెందారని చెప్పారు. ప్రస్తుతం 2047 లోపు ఆంధ్ర రాష్ట్రంలో పేదవారు అంటూ ఉండకూడదని ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గంలో సర్వే చేపిస్తున్నాడని, తద్వారా ఈ ఏడాది దాదాపు ప్రతి మనిషి సగటున 3 లక్షల రూపాయలతో ఉన్నారని, రాబోయే సంవత్సరంలో మూడు లక్షల 50 వేల రూపాయలతో ఆర్థికంగా ఎదగాలని, అలాగే 2047 లోపు 55 లక్షల రూపాయలతో ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగాలని దీని ఉద్దేశమన్నారు. అలాగే విద్య వైద్యం సంతోషంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జీవనం మార్చే విధంగా ప్రణాళికలు చేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రివర్యులు శాసనసభలో ప్రతి శాసనసభ్యునికి మీ మీ నియోజకవర్గాలలో పేదవారిని గుర్తించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలని దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని మార్చి 30వ తారీకు అనగా తెలుగు ఉగాది సందర్భంగా ప్రవేశపెడుతున్నాడని, అలాగే ప్రతి శాసనసభ్యున్ని వాళ్ళ నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం మొదలు పెట్టాలని ఆదేశించటం జరిగినదని తెలియజేశారు. కావున పట్టణంలోని ప్రతి వార్డులోని ప్రజలు దీనిపై అవగాహన పెంచుకొని ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగాలని ఇది ముఖ్యమంత్రివర్యులు, శ్రీకాళహస్తి సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆకాంక్ష అని, ప్రతి ఒక్కరు దీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గిరి కుమార్, సచివాలయ పరిధిలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దొంగల ముఠా అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి) దీంతో అప్రమత్తమైన పూతలపట్టు పోలీస్ సిబ్బంది చాకచక్యంగా ఐదు మందిని అదుపులోకి తీసుకోవడం జరిగింది అన్నారు. వీరిని విచారించడంతో చిత్తూరు జిల్లాతో పాటు కడప, కర్నూల్ ,బద్వేల్, కావలి తదిత ప్రాంతాల్లో ఈ ముఠా ఒంటరి మహిళ మెడ లోనుంచి బంగారు చైన్లు చోరీ చేయడం, ఆలయాలు ఇండ్లల్లో దోపిడీలకు పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. ఇందులో ప్రధాన ముద్దాయిన చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం జట్టుపల్లి గ్రామానికి చెందిన హేమచంద్ర పై 60 కేసులు ఉన్నాయని, ప్రకాశం జిల్లా కొండరాజు పల్లి గ్రామానికి చెందిన కొండ సురేష్ పై 27 కేసులు, తిరుపతి జిల్లా పుత్తూరు టౌన్ కామరాజు నగర్ చెందిన షేక్ మస్తాన్ పై 57 కేసులు, సత్య సాయి జిల్లా ఒడిసి మండలం ఇంగలూరు పంచాయతీ కి చెందిన పోలి వరప్రసాద్ పై పై ఒక కేసు నమోదయ్యాని, అలాగే చిత్తూరు జిల్లా చిత్తూరు రూరల్ మండలం చెందిన సంజయ్ కుమార్ కూడా ఈ ముఠాలో సభ్యుడుగా ఉన్నట్లు ఎస్పీ వివరించారు. ఈ ఐదు మంది ఓ ముఠాగా ఏర్పాటై రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఈ చోరీలకు పాల్పడినట్లు చెప్పారు. ఐదు మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 35లక్షల విలువచేసే 316 గ్రాముల బంగారు ఆభరణాలు, మూడు కిలోల 150గ్రాముల వెండి వస్తువులు, రెండు ద్విచక్ర వాహనాలు ఒక టీవీ సాధించేసుకున్నట్లు ఎస్పి తెలిపారు. వీరిని పట్టుకున్న పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు.

పేరు మార్పు

I, RAMURTHY VIMALA NAIDU, W/O Rammurthy Krishnam నాయుడు, పుట్టిన తేది: 25-12-1978, వయస్సు 47 సంవత్సరాలు, డోర్ నెం.6-112, రేడియో రూమ్ స్ట్రీట్, కొల్లమిట్ట, సూళ్లూరుపేట టౌన్ & మండలం, తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్ 524121లో నివాసం ఉంటున్నారు. ఇకమీదట దీనిని పిలుస్తారు. "RAVILLA VIMALA NAIDU, W/O Rammurthy Krishnam Naidu".

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71 ఎ, పోవై, పాస్పోలి, ముంబై-400087

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("ది యాక్ట్") & ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("ది రూల్స్" నిబంధనల కింద

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్‌ఫినా) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు చట్టం యొక్క సెక్షన్ 13(2) కింద నిబంధనల 3తో చదివే చట్టంలోని సెక్షన్ 13(12 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ నోటీసు అందిన తేదీనుంచి 60 రోజుల్లోగా సదరు నోటీసు(లు)లో పేర్కొన్నట్లుగా మొత్తం బకాయిని చెల్లించవలసిందిగా ఈ కింది రుణగ్రహీత(లు)కు పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత(లు) డిమాండు నోటీసు(ల)ను స్వీకరించకుండా తప్పించుకుంటున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు కాబట్టి నిబంధనల ప్రకారం గోడకు అతికించడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు అందజేత అమలు చేయబడుతున్నది. డిమాండు నోటీసు(ల)లోని అంశాలు ఈ క్రింద క్రింద సంగ్రహించబడ్డాయి:-

వ. నం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు ఒకవేళ అయితే ఆస్తి హక్కుదారు	హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా ఆస్తుల వివరాలు	చట్టం లోని 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం బకాయి
1	రుణ ఖాతా నెం. FEDTPTSTL0499569 1. మెస్సర్స్ సూర్య సలూన్ (రుణగ్రహీత) దాని యజమాని షాప్ నెం 09 ద్వారా, మున్సిపల్ కాంప్లెక్స్, ఆర్టీసీ బస్‌స్టాండ్, చిత్తూరు -517001. 2. శ్రీ ఎం గోవింద రాజన్ తండ్రి మునస్వామి మార్గబంధు (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 23-425, ఎన్‌బి కాలనీ, కొంగా రెడ్డి పల్లి సాయిబాబా గుడి దగ్గర, చిత్తూరు-517001. 3. శ్రీమతి జి.కలై సెల్వి తండ్రి తండూరంగన్ గోవిందరాజన్ (సహ-రుణగ్రహీత) 23-425, ఎన్‌బి కాలనీ, కొంగా రెడ్డి పల్లి సాయిబాబా గుడి దగ్గర, చిత్తూరు-517001.	చిత్తూరు జిల్లా, చిత్తూరు సబ్-జిల్లా, చిత్తూరు మండలం, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గంధ్లపల్లి రెవిన్యూ గ్రామ ఖాతాలు, సర్వే నం.337/02, బార్బర్ కాలనీ, ప్లాట్ నం.30, హౌస్ డి.నం.23-425 నందు ఇంటి స్థలం, ఏసిసి షీట్స్ ఇంటితో ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లు యొక్క ఆస్తి మొత్తంగా. ఆస్తి యొక్క హద్దులు: తూర్పు: ఆర్.సరళకు చెందిన హౌస్ డి.నం.23-430 పడమర: రోడ్డు ఉత్తరం: పాపమ్మకు చెందిన హౌస్ డి.నం.23-424 దక్షిణం: జీపమ్మకు చెందిన హౌస్ డి.నం.23-426	తేదీ: 03-03-2025 తేదీ: 28.02.2025 నాటికి రూ.16,01,127.00/- (పదహారు లక్షల ఒక వెయ్యి నూట ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) ఎన్‌పిఏ తేదీ: 04-02-2025

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు పరిపూర్ణమయ్యే తేదీ వరకు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు దానితో పాటు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లించాలని దీని ద్వారా సూచించడమైనది. ఫెడ్‌ఫినా హామీ ఉన్న రుణదాత అని మరియు రుణగ్రహీతలు (లు) పొందిన రుణ సదుపాయం స్థిరాస్తి/ఆస్తులు రుణగ్రహీత(లు) తనఖాగా ఉంచిన హామీగా పెట్టిన ఆస్తి(లు)పై హామీ ఉన్న రుణం అని రుణగ్రహీత(లు) గమనించవచ్చు. రుణగ్రహీత(లు) నిర్ణీత గడువులోగా తమ బకాయిలను పూర్తి స్థాయిలో విడుదల చేయడంలో విఫలమైతే, సర్ఫేశీ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అన్ని హక్కులను వినియోగించుకోవడానికి ఫెడ్‌ఫినా కలిగి ఉంటుంది. విక్రయం ద్వారా లేదా చట్టం మరియు నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా బదిలీ చేయడానికి మరియు చెల్లింపును గ్రహించడానికి పరిమితం కాదు. ఫెడ్‌ఫినా అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షిత ఆస్తులు(ల)ను అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తుల(ల) విక్రయం తర్వాత, ఫెడ్‌ఫినాకు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందేందుకు ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా ఫెడ్‌ఫినాకు ఉంది. ఈ పరిహారం ఫెడ్‌ఫినాకు ఏ ఇతర చట్టం కింద అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సురక్షితమైన ఆస్తులను విడిపించుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి, రుణగ్రహీత(లు) ఫెడ్‌ఫినా యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా పెట్టిన ఆస్తి(లు)ని పరిష్కరించడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఇతరత్రా ఏదైనా పద్ధతుల ద్వారా హామీగా పెట్టిన ఆస్తి(ల)ని బదిలీ చేయడం నుండి నిరోధించబడింది / నిషేధించడమైనది. మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి దానిని పొందవచ్చును.

ప్రదేశము: చిత్తూరు
తేదీ : 19/03/2025

సం/- అధీకృత అధికారి,
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

ఆర్డీఓ పై దళితులు ఆగ్రహం.. నిర్బంధంలో తహసిల్దార్

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ఆర్డీవో దళితులకు న్యాయం చేయాలి అంటూ సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కిరణ్మయి అడ్డుకునే ప్రయత్నంలో దళితులకి ఆర్డీవో సమాధానం ఇవ్వకుండా హుటాహుటిన వెలుపవడంతో దళితులు ఆర్డీవో పై ఆగ్రహం చెందిన సంఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకున్నది. తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దారులు నిర్బంధంలో ఉంచారు. మండలంలోని కణమనంబేడు దళితులు సర్వే నెంబర్లు 252, 253, 254, లో గల భూమిలో ఇళ్ల పట్టాలు ఇవ్వాలని తాసిల్దార్ కార్యాలయం వద్ద ఏడవ రోజు రిలే నిరాహార దీక్ష శిబిరం చేస్తున్నారు. సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి మండలంలో ఉన్న ఒక భూమి కన్వర్షన్ విషయమై మండలానికి హాజరయ్యారు.ఇళ్ల పట్టాల విషయమై ఆర్డీవో దృష్టికి తీసుకుపోవడానికి నిరాహార దీక్ష దగ్గర ఉన్న కొంతమంది అక్కడికి వెళ్ళగా ఆర్డీఓ కార్యాలయం వద్దకు వస్తుంది అక్కడ మాట్లాడదామంటు తాసిల్దారు దళితులకు సర్ది చెప్పగా అది నమ్మిన దళితులు కార్యాలయం నిరాహార శిబిరం దగ్గరకు వచ్చారు ఆర్డీఓ కార్యాలయం వద్దకు దగ్గరకి రాకుండా నేరుగా సూళ్లూరుపేటకు వెళ్లిపోవడంతో దళితులు మహిళలు ఆగ్రహించారు. మండల తాసిల్దార్ ను తన చాంబర్ లోకి వెళ్లిపోవడంతో ఆయన ను నిర్బంధంలో ఉంచారు. సత్య వేడు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ ఆగ్రహం చెందారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు రోజులుగా దళితులు నిరాహార దీక్ష చేపడుతుంటే రెవిన్యూ డివిజనల్ అధికారికి దళితుల సమస్య పట్టదా అంటూ ఆయన ఆగ్రహం చెందారు.మండలానికి వచ్చిన ఆర్డీవో కనీసం దళితుల సమస్య

పట్టించుకోకుండా వెళ్లిపోవడం చాలా విచారించదగ్గ విషయం అన్నారు. అధికారులు ప్రజలకు న్యాయం చేయాలి కానీ లేక రాజకీయ నాయకులకు ఉన్నవారికే ఊడిగం చేయడానికి ఉన్నారని అధికారులను ప్రశ్నించారు. అనంతరం తాసిల్దార్ సుబ్రహ్మణ్యం స్పందిస్తూ ఆర్డీవో కార్యాలయానకు చరవాణి ద్వారా మాట్లాడి ఆర్డీఓ సూళ్లూరుపేట కార్యాలయముకు రావాలని పిలుపునిచ్చారన్నారు.ఈ సమస్యను వారి దృష్టికి తీసుకెళ్తామని తాసిల్దారు చెప్పగా కార్యక్రమాన్ని విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య రమణయ్య, షణ్ముగం, గురవమ్మ, వీరాస్వామి, గోయల్ బాబు, తదితరులు పాల్గొన్నారు సత్యవేడు నియోజకవర్గం ఏ.ఐ.వై.ఎఫ్ అధ్యక్షులు మురళి కార్యదర్శి నాగార్జున నిరాహారదీక్షకు మద్దతు పలికారు.

శాస్త్రోక్తంగా సంకటహార చతుర్దశి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో వెలసిన అంజంజి వినాయకస్వామి సన్నిధిలో మంగళవారం సంకటహర చతుర్దశి పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అంజంజి వినాయకస్వామికి పురోహితులు వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా స్వామివారి సన్నిధిలో హోమం చేశారు. అనంతరం ధూప, నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. ఈ పూజల్లో పలువురు భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి, సూపరింటెండెంటు, సీఎస్వో నాగభూషణ్ యాదవ్, తనిఖీ అధికారి హరి యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో దేవాంగ సంఘం నేత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం రాష్ట్ర దేవాంగ సంఘం నేత బొమ్మన అరవింద్ కుమార్ దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి దేవాంగ సంఘం నేత పులి రామచంద్ర వీరికి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

మోహన్ సాయి కుటుంబాన్ని ఆదుకోండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అమెరికాలో దుండుగుల కాల్పుల్లో గాయపడి అక్కడ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న పోతుగుంట మోహన్ సాయి కుటుంబాన్ని ఆదుకో వాలని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు ఆయన మంగళవారం రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఏర్పేడు మండలం గోవిందవరం గ్రామానికి చెందిన పోతుగుంట మోహన్ సాయి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి... అక్కడ దుండుగుల కాల్పుల్లో గాయపడ్డాడని నారా లోకేష్ కు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వివరించారు. ప్రభుత్వం స్పందించి మోహన్ సాయికి సాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు.

రేపు ముఖ్యమంత్రి తిరుమలకు రాక

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 20వ తేదీన తిరుమలకు రానున్నారు ఈ మేరకు ఆయన పర్యటన ఖరారు అయింది భార్య భువనేశ్వరి కుమారుడు మంత్రి నారా లోకేష్ కోడలు నారా బ్రాహ్మణి మనవడు దేవాన్ష్ తో కలిసి తిరుమల శ్రీవారి దర్శనానికి రానున్నా రాయన ఈనెల 20వ తేదీన సాయంత్రం తిరుమలకు చేరుకుంటుంది చంద్రబాబు కుటుంబం శ్రీ పద్మావతి అతిథి గృహంలో బసచేస్తారు ఆ మరుసటి రోజు అంటే 21వ తేదీన తెల్లవారుజామున చంద్రబాబు ఆయన కుటుంబ సభ్యులు శ్రీవారి సేవలో పాల్గొన నున్నారు ఆరోజున మనవడు దేవాన్ష్ పుట్టినరోజు కావడం వల్ల ఆ ఒక్క రోజు తిరుమల శ్రీవారి భక్తుల భోజనానికి అయ్యే మొత్తం ఖర్చు 44 లక్షల రూపాయలు టీటీడీ శ్రీ వెంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ కు విరాళంగా అందించనున్నారు ఈ సందర్భంగా తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు అన్న ప్రసాదం వడ్డించనున్నారు.

నారా రామ్మూర్తి నాయుడు సేవలు చిరస్మరణీయం

పులి వర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర-చంద్రగిరి: మాజీ శాసనసభ్యులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు సేవలు చిరస్మరణీయ మని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు,

చంద్రగిరి శాసనసభ్యులు సతీమణి పులి వర్తి సుధా రెడ్డి కొనియాడారు. మంగళవారం నారావారిపల్లెలో మాజీ ఎమ్మెల్యే నారా రామమూర్తి నాయుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నారా ఇందిరమ్మ, నారా రోహిత్, నారా గిరీష్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని నారా రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి సుధా రెడ్డి పరిశీలించారు. రక్తదానం చేసిన వారికి ధ్రువపత్రాలతో పాటుగా నారా కుటుంబ సభ్యులు పండ్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, హేమాంబరధర చౌదరి, సక్కూరు ధనుంజయ రెడ్డి, సర్పంచ్ బొబ్బ లక్ష్మీ, బొబ్బ గిరినాయుడు, సింగు సుధ, నాగరాజా నాయుడు, నిరంజన్ నాయుడు, మండే రావు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రంగస్థల మహిళా రత్న ఉగాది విశిష్ట పురస్కారాలు

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి జిల్లా రేణిగుంటలో జన్మించిన దస్తగిరి హసీనా జాన్ చిన్ననాటి నుంచి కళల పట్ల ఆసక్తి కలిగి, తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోవడం కోసం తిరుపతి ఎస్వీ సంగీత కళాశాలలో నృత్యం అభ్యసించి దేశవ్యాప్తంగా ఎన్నో ప్రదర్శనలు చేసి రంగస్థల మహిళా రత్న ఉగాది విశిష్ట పురస్కారం అందుకున్న సందర్భంగా దస్తగిరి హసీనా జాన్ కు ఎంఏ జబ్బార్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఫరీద్ బాబా ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కళా రంగంలో రాణించడం అంత సులభమైన విషయం కాదని, అటు కుటుంబ బాధ్యతలు, ఇటు కళారంగంలో పోటీతత్వాన్ని ఎదుర్కొని తనదైన శైలిలో రాణిస్తూ, మహిళలు తలుచుకుంటే ఎంత కష్టమైనా తాము అనుకున్న ఆశయం కోసం పోరాడుతారని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.

దళితులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

గుజిరి సంఘం జిల్లా కార్యదర్శి అల్లాబక్ష డిమాండ్

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కనమనంబేడు రెవెన్యూ పరిధిలో గ్రామస్తులు కు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని గుజిరి సంఘం జిల్లా కార్యదర్శి అల్లాబక్ష డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు గ్రామస్తులు మంగళవారం ఏడవ రోజు నిరాహార దీక్ష చేస్తున్న సందర్భంలో గుజిరి సంఘం జిల్లా నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అల్లాబక్ష మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల రెండు సెంట్లు, ఇంటి స్థలాలు మంజూరు చేస్తామంటూ నారా చంద్రబాబు నాయుడు అనేక బహిరంగ సభలో ప్రజలకు హామీ ఇచ్చారు. అధికారం వచ్చిన తర్వాత ప్రజలను ఏమాత్రం పట్టించుకోకుండా ఇచ్చిన హామీని గట్టుపై పెట్టి చోద్యం చూస్తారని ఎద్దేవా చేశారు, కనమనంబేడు రెవిన్యూలో ఇంటి స్థలాల కోసం గత కొన్ని రోజులుగా పోరాటం చేస్తున్న రెవెన్యూ అధికారులు జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం దళితులు పైన వివక్షత చూపుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు ఒక హామీ. ఎన్నికల తర్వాత మరో హామీ ఇవ్వడంతో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు సమస్య పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుజిరి సంఘం తిరుపతి జిల్లా నగర అధ్యక్షులు రాము, నగర సహాయ కార్యదర్శి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- ఎన్.ఎం.యు నాయకులు డిమాండ్

గూడూరు విశాలాంధ్ర : 1/2019 సర్క్యులర్ విధిగా అమలు చేయా లని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిం చాలని, డిపో మేనేజర్

కార్మికులను, అసోసియేషన్ నాయకులను దురుసుగా మాట్లాడే వైఖరిని మానుకో వాలని డిపో ప్రెసిడెంట్ ప్రవీణ్ డిమాండ్ చేశారు. మంగళవారం గూడూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదుట నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ప్రవీణ్ మాట్లాడుతూ కార్మికులను వేధిస్తూ యూనియన్ పక్షపాత వైఖరి అవలంబిస్తున్న డిపో మేనేజర్ పై చర్యలు తీసుకోవాలన్నారు. డ్యూటీలు అన్నింటిని స్పెషల్ డ్యూటీలుగా మార్చలన్నారు. డ్యూటీ చార్టులను వెంటనే వేయాలన్నారు. డిపో లో రద్దు అయిన సర్వీస్ లను వెంటనే ప్రారంభించాలన్నారు. కార్మికులకు విశ్రాంతి గదులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో చైర్మన్ భాష, సెక్రటరీ శ్రీనివాసులు, గ్యారేజ్ సెక్రెటరీ ప్రవీణ్,రీజినల్ వైస్ ప్రెసిడెంట్ వెంకయ్య,ట్రెజరర్ గౌస్, రమేష్, సుధాకర్, శేఖర్,సందాని,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల సంఖ్య 1200 దాటితే బైఫర్ కేషన్ చేస్తాం

నియోజకవర్గ ఎలక్ట్రో రిటర్నింగ్ అధికారి రోస్ మాండ్

విశాలాంధ్ర-సత్యవేడు: పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఓటర్ల సంఖ్య 1200 దాటితే బైఫర్ కేషన్ చేసుకోవడానికి అవకాశం ఉన్నట్టు తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం ఎలక్ట్రో రిటర్నింగ్ అధికారి,భూసంరక్షణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రోస్ మాండ్ చెప్పారు.మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఇంచార్జ్ తహసిల్దార్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఓటర్ల నమోదు,తొలగింపు,పోలింగ్ కేంద్రాలు తదితరాంశాలపై వివిధ రాజకీయ పక్షాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో రోస్ మాండ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రస్తుతం రెండు లక్షల 14 వేల 992 ఓటర్లు ఉన్నట్టు పేర్కొన్నారు.ఇందులో పురుషులు ఒక లక్ష 4 వేల 146 కాగా,మహిళలు ఒక లక్ష పదివేల 835 మంది ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో 76,418 కుటుంబాలు నియోజకవర్గ స్థాయిలో ఉన్నట్టు ఆమె చెప్పారు. ప్రస్తుతానికి ఓటర్ల సంఖ్య 1200 దాటినవి బుచ్చినాయుడు కండ్రిక మండలం వెస్ట్ వరవత్తూరు, వరదయ్యపాలెం మండలం చీలంపల్లి గ్రామాలు ఉన్నట్టు వివరించారు. తదనంతరం అఖిలపక్షం నేతలు కొన్ని సమస్యలను ఈఆర్వో దృష్టికి తీసుకొచ్చారు.సత్యవేడు మండలం రామచంద్రాపురం ఓటర్లు దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న చెంగంభాకం గ్రామానికి వెళ్లి ఓటు వేసే పరిస్థితి ఉన్నట్టు వైఎస్ఆర్సిపి నాయకుడు శ్రీధర్ రెడ్డి విన్నవించారు.అలాగే కేవిబి పురం మండలం కొండల్లో ఆధవరం ఓటర్లు పేరందేశంకు వెళ్లి ఓటు వేస్తున్నట్టు సిపిఎం మండల నాయకుడు రమేష్ ఈఆర్ఓ దృష్టికి తెచ్చారు. సత్యవేడు ప్రాంతం తమిళనాడుకు సరిహద్దును ఉండటం వల్ల అధికంగా బోగస్ ఓటర్లు నమోదు అయినట్టు బిజెపి నాయకుడు బండారు మోహన్ బాబు విన్నవించారు.సమస్యలపై ఎలక్ట్రో రిటర్నింగ్ అధికారి రోస్ మాండ్ స్పందిస్తూ పోలింగ్ కేంద్రాల బైఫర్ కేషన్ను సంబంధించి సమగ్ర నివేదికను పంపాలని ఇంచార్జ్ తహసిల్దార్ రాజశేఖర్ను ఆదేశించారు. ఈ సమావేశంలో పిచ్చాటూరు తహసిల్దార్ టీవీ సుబ్రహ్మణ్యం, స్థానిక రెవెన్యూ డిటి త్యాగరాజ్, డేటాఎంట్రీ ఆపరేటర్ మాధురి, టిడిపి నాయకుడు దిలీప్, వైఎస్ఆర్సిపి నాయకుడు శ్యాం ప్రసాద్ రెడ్డి, బిజెపి నాయకుడు మునికృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాయ శాస్త్రంలో వి.శ్రీలతకు డాక్టరేట్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగపు పరిశోధక విద్యార్థిని వి. శ్రీలతకు డాక్టరేట్ అందజేశారు.న్యాయ శాస్త్ర విభాగపు హెడ్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఎయస్. మాధురీ పరదేశి పర్యవేక్షణలో 'ఏ స్టడీ ఆన్ ది డెత్ సెంటెన్స్ అండ్ ఇట్స్ ఎఫెక్టివ్నెస్ త్రు జ్యుడీషియల్ డిస్క్రిషన్' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని వి.శ్రీలత సమర్పించారు. అందుకుగాను ఆమెకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు.

20న ప్రత్యేక విద్యుత్ అదాలత్

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు డివిజన్ పరిధిలోని విద్యా నగర్ సమీపంలోని చెందోడు కరెంట్ ఆఫీసు వద్ద ఈనెల 20వ తేదీ ప్రత్యేక విద్యుత్ అదాలత్ జరుగుతుందని గూడూరు డివిజనల్ ఈ. ఈ.నరేందర్ రెడ్డి పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి సమస్యలు ఏమైనా ఉంటే అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ విద్యుత్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం గ్రామ దేవత అయిన శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. కొందరు భక్తులు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కే.ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాతా పరమేశ్వరి కి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలోని అరుంధతి వాడలో వెలసియున్న మాత పరమేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు గత మూడు రోజులుగా చద్ది కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ప్రత్యేక పుష్పాలంకరణ చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతగా ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు శంకరయ్య వ్యవహరించారు. అనంతరం భక్తులు అమ్మ వారిని దర్శించుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

చేనేతకు అండగా నిలవడం హర్షణీయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ప్రభుత్వం చేనేతకు అండగా నిలవడం హర్షణీయమని ఏపీ దేవాంగ అభ్యుదయ సంఘం శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి మాదన గోపి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేతకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. ఈ నిర్ణయం వలన వేలాది కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని మాదన గోపి అభిప్రాయపడ్డారు. ఇందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, చేనేత జవుళి శాఖ మంత్రి సబితకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రి మండలికి, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధికి విద్యుత్ విధానం ఒక నిదర్శనం అన్నారు. చేనేత సమాజానికి ఇచ్చిన హామీలను నెరవేర్చుతుంది అన్న నమ్మకం రుజువయిందన్నారు.

వడదెబ్బపై ప్రజలకు అవగాహన

పోస్టర్స్ను ఆవిష్కరించిన డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ప్రజలందరూ వడదెబ్బ గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ బాలకృష్ణ నాయక్ తెలిపారు. బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఛాంబర్ నందు వడ దెబ్బ అవగాహన బ్యానర్స్, పోస్టర్స్ ను డీఎంహెచ్ఓ ఆవిష్కరించి, మాట్లాడుతూ వేసవి దృష్ట్యా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలందరూ వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎండ వేళ ఇంటి పట్టునే ఉండాలని బయటికి వెళ్ళాల్సి వస్తే గొడుగు, టోపీ, తలపాగా వంటివి తలకు రక్షణగా ధరించాలని సూచించారు. ద్రవ పదార్థాలు, పళ్లరసాలు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి అధికంగా తీసుకోవాలని తెలిపారు. నీరసం, కళ్ళు తిరగడం, తలనొప్పి, వాంతులు వంటి వడ దెబ్బ లక్షణాలు ఉంటే అటువంటి వారిని చల్లటి ప్రదేశంలో ఉంచి వారిని వీలైనంత తొందరగా దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని తెలిపారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, దీర్ఘ రోగాలతో బాధపడేవారు (హైరిస్కు) వడదెబ్బ కు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ శాంత కుమారి, డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ మురళీ కృష్ణ, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూప్ కుమార్, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ మధు బాబు, ఎపిడెమి లాజిస్ట్ డాక్టర్ లావణ్య, డిప్యూటి డెమో కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పన్ను చెల్లించాలి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పంచాయితీల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు పన్నులు సకాలంలో చెల్లించి గ్రామీణాభివృద్ధికి సహకరించాలని డి.ఎల్.పి.ఓ రవీంద్రబాబు అన్నారు. మండలం కేంద్రంలో మంగళవారం పంచాయతీ పరిధిలో పన్ను వసూలు కార్యక్రమానికి డిఎల్పిఓ రవీంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు సకాలంలో చెల్లించి గ్రామీణాభివృద్ధికి తోడ్పడుటకు పంచాయతీ కార్యదర్శులు చొరవ చూపాలన్నారు. నేటి ఆర్థిక పరిస్థితులను బట్టి పన్ను వంద శాతం సాధించాలన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీలో పేరుకుపోయిన ఇంటి పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధి కి తోడ్పడాలని, తమ తమ గ్రామాలకు వచ్చే పంచాయతీ కార్యదర్శులకు సహకరించాలన్నారు. మండల కేంద్రంలోని బజార్లో ఉన్న వ్యాపార దుకాణాల దారులు, వృత్తి వ్యాపార లైసెన్స్ లు, నల్లా బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. పన్ను వసూలు కార్యక్రమంలో పిఓపిఆర్డి, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సామాజిక సేవ అభినందనీయం

విశాలాంధ్ర-చిత్తూరు: జర్నలిస్టులు సామాజిక సేవ చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని తవణంపల్లి తహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రెడ్డి బాబు ఎస్సై చిరంజీవులు కొనియాడారు. తవణంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అపోలో ఆసుపత్రి సహకారంతో మంగళవారం తవణంపల్లి మండల ఉద్యోగులు సిబ్బందికి జర్నలిస్టులకు మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని తహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రెడ్డి బాబు ఎస్సై చిరంజీవి ఏపీయూ డబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు లోకనాథన్, ఏపీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ సభ్యులు అశోక్ కుమార్, చిత్తూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్, కార్యదర్శి కాలేశ్వర్ రెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంపుకు మంచి ఆదరణ లభించింది. ఈ సందర్భంగా తవణంపల్లి తాసిల్దార్, ఎంపీడీవో, ఎస్సైలు మాట్లాడుతూ విధి నిర్వహణలో అనేక రకాల ఒత్తిడికి గురవుతున్న ఉద్యోగులు సిబ్బంది ఆరోగ్యం పై దృష్టి సారించక ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు ఉద్యోగస్తులందరినీ ఒకచోటికి పిలిపించి వైద్య పరీక్షలు చేపించడం అభినందనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న జర్నలిస్టులు సామాజిక సేవలో తపించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో అరగొండ అపోలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యం

-డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పేద విద్యార్థుల ఆరోగ్యమే తన లక్ష్యమని ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు చెప్పారు. ఈ మేరకు ఆయన మంగళవారం శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని అల్లిమడుగు ప్రాథమిక పాఠశాలలో 68 మంది, ప్రాజెక్టువీధి పాఠశాలలో 39మంది, చెంచులక్ష్మికాలనీలో 72మంది... మొత్తం 179మంది గిరిజన విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, గుడ్ డే బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ... వేసవి కాలం ప్రారంభం కావడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం ఒంటిపూట బడి కావడంతో మధ్యాహ్నం వేళ పిల్లలు ఇంటికి వెళ్లే సమయంలో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. అందుకే వైద్యుల సలహా మేరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థులకు శీతల పానీయాలు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నానని కోటేశ్వరబాబు చెప్పారు. సోమవారం రోజున 217మంది విద్యార్థులకు వీటిని అందించినట్లు కూడా కోటేశ్వరబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ వేసవిలో మొత్తం 2వేల మంది పేద విద్యార్థులకు ఓఆర్ఎస్, గుడ్ డే బిస్కెట్లు పంపిణీ చేయాలని లక్ష్యంగా ఎంచుకున్నట్లు ఆయన చెప్పారు. నాణ్యమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు తాగడం వలన చిన్నారులు వేడి నుంచి ఉపశమనం పొందుతారని కోటేశ్వరబాబు అభిప్రాయపడ్డారు. పేద విద్యార్థుల కోసం మరిన్ని సేవలు చేయాలన్నదే తన ఆశయమని కూడా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వైసీపీ నాయకుడు ఆక్రమించిన ప్రభుత్వ భూమిని కాపాడాలని కేవీబీపురం మండలం ఆదరం గ్రామానికి చెందిన పలువురు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు మంగళవారం శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. కేవీబీపురం మండలం అంజూరు గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నెం: 261-3 లో 4.40 ఎకరాలు, సర్వే నెం: 262-1 లో 3.98 ఎకరాలు కాలువ పోరంబోకుగా ఉందన్నారు. అయితే ఈ భూమిని ఆదరం గ్రామానికి చెందిన వైఎస్సీపీ నేత కల్లూరు రవి ఆక్రమించి సాగు చేస్తున్నడన్నారు. కాలువను పూడ్చి వేయడం వలన వర్షాకాలంలో వరద నీరు ప్రక్కన రైతుల పొలాల మీదకు పోవడం వలన పంటలు దెబ్బతింటున్నాయన్నారు. ఈ విషయమై పలు పర్యాయాలు అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఉన్నతాధికారులైనా స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని వారు కోరారు. ఇందుకు ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆదరం గ్రామ పంచాయితీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కె. రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీనివాస ఆనంద స్వామి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత అధ్యక్షులు పి.అంజయ్య డిమాండ్

విశాలాంధ్ర- తిరుపతి: ప్రతిసారి తిరుమల- తిరుపతి కి వచ్చినప్పుడల్లా స్వామిజీ లను వెంటబెట్టుకొని భక్తి ,దేవుడు పేరుతో భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా వ్యవహరిస్తున్న శ్రీనివాస ఆనంద స్వామి పై చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత అధ్యక్షులు పి.అంజయ్య ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు ఇతర రాష్ట్రాల నుండి తెలుగు రాని పీఠాధిపతులు, స్వామీజీలను వెంటబెట్టుకుని వారికి తిరుమల తిరుపతి దేవస్థానము యొక్క పవిత్రతను దెబ్బతీసే విధంగా తప్పుడు సమాచారాన్నిస్తూ తిరుమల నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ధర్నాలు చేయడం, ధర్నాలను ప్రేరేపించడం, ప్రెస్ మీట్ లు పెట్టి తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రం అపవిత్రమైపోతున్నదని యావన్మంది భక్తులకు తప్పుడు సంకేతాలు ఇచ్చే విధంగా మాట్లాడుతున్నాడు, ముఖ్యంగా స్థానిక తిరుపతి ప్రజలను కూడా తప్పుదారి పట్టిస్తున్న శ్రీనివాస ఆనంద స్వామి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాల్సినటువంటి అవసరం ఉంది. స్వామీజీ గా కాసాయ వస్త్రాలు ధరించి చట్టాలను ఉల్లంఘించి కోట్లాదిమంది భక్తుల మనోభావాలకు వ్యతిరేకంగా తిరుమల లో ధర్నాలు చేయడం క్షమించరాని విషయం ఈ స్వామీజీ వలన తిరుమల తిరుపతి దేవస్థానానికి ఒక్క రూపాయి వంతు కూడా సహాయం లేదు. ఒక విధంగా శ్రీనివాసానంద స్వామి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి మరియు ఉన్నతాధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లుగా స్పష్టమవుతున్నదితక్షణం స్పందించి పాలక మండలి చైర్మన్ బి.ఆర్. నాయుడు టీటీడీ. ఎగ్జిక్యూటివ్ అధికారి శ్యామలరావులు శ్రీనివాసానంద స్వామి తిరుమలపై చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండించి ,అరెస్టు చేయని పక్షములో భక్తులేఅతన్ని కట్టడి చేయాల్సి వస్తుందని గుర్తు చేస్తున్నాను.

కోట్లకు పడగలెత్తిన కేకేసీ కళాశాల యాజమాన్యం

అవస్థలు పడుతున్నవిద్యార్థులు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మండలం పరమేశ్వరమంగళం గ్రామం వద్ద ఉన్న కేకేసీ కళాశాల యాజమాన్యం కోట్లకు పడగలెత్తగా, విద్యార్థులు మాత్రం పలు అవస్థలు పడుతున్నారు. లక్షల్లో ఫీజులు వసూల్లు చేస్తూ, విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీని పై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఒకే స్థలంలో పలు విద్యాసంస్థల నిర్వహణ ఎలా? కేకేసీ విద్యా సంస్థల పేరిట ఒకే చోట పలు కళాశాలలను నడుపుతున్నారు. విద్యా శాఖను మోసం చేసి తప్పుడు ఆధారాలు చూపి, పలు కళాశాలలకు అడ్డదారిలో అనుమతులు పొందారు. కేకేసీ లా కాలేజీ, కేకేసీ హోమియోపతి, కేకేసీ నర్సింగ్, కేకేసి బీఈడీ, కేకేసీ డీఈడీ, కేకేసీ ఎంఈడీ అంటూ పలు కళాశాలలకు ఒకే క్యాంపస్లో అనుమతులు పొందారు. అన్నింటికి ఒకే ప్లేగ్రౌండ్, అందరికీ ఒకే టాయిలెట్స్. అందరికీ ఒకే ల్యాబ్లతో విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతం. వీటిపై పలువురు, ఇప్పటికే రాష్ట్ర విద్యాశాఖాధికారులను ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కళాశాలల్లో విద్యా ప్రమాణాలకు తగ్గట్లుగా విద్యా భోధనలు జరగడం లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థులపై ఫీజుల భారంతగిన వసతులు, విద్యాబోధనలు లేకపోయినా ఫీజుల భారాన్ని విద్యార్థులపై మోపుతున్నారు. రోజు రోజుకు విద్యా ప్రమాణాలు పడిపోవడతో పాటు వృత్తిపరమైన ల్యాబ్ సౌకర్యాలు, గ్రంథాలయాలు పరిరక్షణ వంటి అంశాల్లో కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోందని విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి 'విద్యా ప్రమాణాలను తుంగలో తొక్కి ధనార్జనే ధ్యేయంగా నడుపుతున్న కేకేసీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్స్టి టూషన్ పై విద్యా శాఖాధికారులు చర్యలు తీసుకోవా అవసరం ఎంతైనా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నాము.

మహిళలందరూ సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

- పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర-పాకాల: చంద్రగిరి నియోజకవర్గంలోని మహిళలందరూ సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పాకాల గ్రామపంచాయ తీలోని న్యూ కాలనీ వార్త మెట్ట గాంధీ నగర్ లలో సుధారెడ్డి మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు కేవలం డ్వాక్రా రుణాలను మాత్రమే పొందుతున్నారని, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో అనేక రుణాలు అందజేస్తున్నాయని వీటి గురించి మహిళలు తెలుసుకోవాలన్నారు. మహిళలలో అవగాహన కల్పించడం కోసమే తాను నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెంది కుటుంబానికి ఆసరాగా నిలవాలన్నారు. పాకాల మండలంలో మహిళల కోసం గార్మెంట్ పరిశ్రమను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. చదువుకున్న యువతకు ఉచిత శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం పంచాయతీల లోని సమస్యలను మహిళలను అడిగి తెలుసుకొని, పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మజా రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ నాగరాజు నాయుడు, స్థానిక టిడిపినాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు ఉదయం తొమ్మిది గంటలకే హాజరు కావాలి: తహసీల్దారు

విశాలాంధ్ర - చంద్రగిరి: తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారము ఉదయం 10.00 గంటలకు నిర్వహించు ప్రజా సమస్యల పరిష్కార వేదికను (పిజి ఆర్ఎస్) ఎండ తీవ్రత కారణంగా ఒక గంట ముందుకు అనగా ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు మార్పడమైనదని ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవటానికి వేసవి తాపానికి గురికాకుండా ఉదయం 9 గంటలకే కార్యాలయానికి చేరుకొని తమ సమస్యలను విన్నవించుకోవచ్చని తాసిల్దార్ శివరామ సుబ్బయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలానికి సంబంధించి అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి తమ సమస్య లను వీలైనంత త్వరగా పరిష్కరించినందుకు కృషి చేస్తామన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

- రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన బంధువులు

-పోలీసులు ఆందోళనకారులు మధ్య తోపులాట, ఉద్రిక్తత

-హోమ్ గార్డు యువరాజుకు అస్వస్థత

-గ్రామస్తుల సహకారంతో సర్దుబాటు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: అనుమానాస్పద స్థితిలో సాఫ్ట్వేర్ ఉద్యోగి మృతి చెందిన ఘటన హైదరాబాద్ లో సోమవారం జరిగిందని తెలిసింది.స్థానికులు చెప్పిన వివరాలలోకి వెళితే...వెదురుకుప్పం మండలంలోని కొమరగుంట కు చెందిన మహేష్(29), అదే మండలం దామరకుప్పంకు చెందిన అనిత(22)కు కొద్దికాలం క్రితం వివాహం అయింది. వీరిద్దరూ ఉద్యోగం రీత్యా హైదరాబాద్‌లో కాపురం వున్నారు. ఈ క్రమంలో మహేష్ ఆదివారం ఆత్మహత్య చేసుకున్నట్లు హైదరాబాద్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈక్రమంలో పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాను పోస్టుమార్టం నిర్వహించి స్వగ్రామం వెదురుకుప్పం మండలం కొమరగుంట కు అంబులెన్స్ ద్వారా తీసుకొచ్చారు. ఈక్రమంలో మహేష్ మృతికి అతని భార్య కారణం అని ఆమెను తీసుకురావాలని ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. వాహన రాకపోకలు నిలిచిపోయాయి. కార్వేటినగరం సిఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య, కార్వేటినగరం ఎస్సై రాజ్ కుమార్,పాలసముద్రం ఎస్సై చిన్న రెడ్డెప్ప, ఇతర పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. కాగా కొద్దిసేపు ఆందోళనకారులకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఇందులో భాగంగా కార్వేటినగరం పోలీస్‌స్టేషన్ పరిధిలో పనిచేసే హోమ్ గార్డు యువరాజు కిందపడి అస్వస్థతకు గురయ్యారు. పోలీసు వాహనంలో ఆసుపత్రికి తరలించారు.కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. స్థానిక పెద్దలు కల్పించుకుని సమస్యను సర్దుబాటు చేయడంతో మృతదేహం ను గ్రామానికి తరలించి దహనక్రియలు నిర్వహించారు.

మూడు వాహనాలు ఢీ..

తృటిలో తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం గుత్తి వారి పల్లి సమీపంలోని నేషనల్ హైవే పక్కన నిర్మించిన సర్వీస్ రోడ్లో మంగళ వారం మధ్యాహ్నం మూడు వాహనాలు ఒకదానికి ఒకటి ఢీకొట్టుకు న్నాయి. ఆటోలోని వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. స్పీడ్ బ్రేకర్ల వద్ద సరైన మార్కింగ్ లేకపోవడం వలన ఈ ప్రమాదాలు జరుగు తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికే ఐదు సార్లు ప్రమా దాలు జరిగినా నేషనల్ హైవే అధికారులు మాత్రం పట్టించుకోవ దంలేదని ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నా రు. రేణిగుంట పోలీసులు సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

రీ సర్వే పైలట్ ప్రాజెక్ట్

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల ధర్మపురి పంచాయితీ మూలతిమ్మేపల్లిలో రి సర్వే పై లెట్ ప్రాజెక్టును నిర్వహించడం జరిగినది. ఈ సర్వేను ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన అధికారి నాగేశ్వరరావు విజయవాడ నిర్వహించడం జరిగినది. ఈ పంచాయితీలోని రైతులను కలిసి విస్తీర్ణం, రెవెన్యూ అధికారుల పనితీరు గురించి అడిగి తెలుసుకు న్నారు. రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్నా పరిష్కరించు కోవాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. పైలెట్ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం రైతుల భూముల రీ సర్వేలో ఎటువంటి లోటుపాట్లు జరిగినా దాన్ని సరిదిద్ది పరిష్కరించడమే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికారితో పాటు మండల రెవెన్యూ ఆఫీసర్ మాధవరాజు డిప్యూటీ రెవెన్యూ ఆఫీసర్ రామకృష్ణ, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయం 9గంటల నుంచే పీజీఆర్ఎస్

విశాలాంధ్ర-తొట్టంబేడు: వేసవిలోఎండతీవ్రత విపరీతంగా ఉండటంతో ఈ నెల 24వ తేదీ నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ఉదయం 9గంటల నుంచే ప్రారంభమవుతుందని తొట్టంబేడు తహసీల్దారు మధుసూదనరావు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తహసీల్దారు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు పీజీఆర్ఎస్ కు సకాలంలో హాజరు కావాలని మధుసూదనరావు కోరారు. ప్రజలు కూడా ఈ మార్పు గమనించి పీజీఆర్ఎస్ వినియోగించుకోవాలని ఆయన కోరుకున్నారు.

అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు: అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షురాలు ప్రభావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య నాయకులు పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని అనేక రూపాల్లో దసరా వారీగా పోరాటం చేయడం జరిగింది. గతంలో సమ్మె సందర్భంగా అప్పటి ప్రభుత్వం చర్చలు సందర్భంగా కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది. వేతనాలు కూడా 2024 జూలైలో పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ గత ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించడంలో గత ప్రభుత్వం విఫలమైనది సమ్మె సందర్భంగా అప్పటి ప్రతిపక్ష నాయకులుగా ఉన్నటువంటి శ్రీయుతులు చంద్రబాబు నాయుడు లోకేష్ పవన్ కళ్యాణ్ అంగన్వాడీ కార్యకర్తల సమ్మె సందర్భంగా శిబిరాల వద్దకు వచ్చి మేము అధికారానికి వస్తే జీతాలు పెంచి మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సందర్భంగా నూటికి 95 మంది కార్మికులు ఉద్యోగస్తులందరూ కూటమి ప్రభుత్వానికి ఓటు వేయడం జరిగింది అధికారం చేపట్టి తొమ్మిది నెలలకు కావస్తున్న ప్రభుత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని అనేక సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కనీసం స్పందించలేదు .ప్రభుత్వంలో కదలిక రావాలని ఈనెల 10వ తారీఖున విజయవాడలో వేలాది మంది కార్మికులు రోడ్డుపైకి వచ్చిన కనీసం ప్రభుత్వం కార్మిక సంఘాల నాయకులను చర్చలకు పిలిపించి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేతనాలు పెంచుతామని ప్రకటన చేయాలని.డిమాండ్.చేశారు.అంగన్వాడి కార్యకర్తలను భయాందోళనలకు గురి చేసే విధంగా అధికారుల వైఖరి ఉన్నది ఇప్పటికైనా అధికారులు తమ వైఖరి మార్చుకొని అంగన్వాడి కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను వారి సమస్యలు పరిష్కరించే దానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని పిలుపునిచ్చారు శాసన మండలిలో అంగన్వాడి వాళ్లకి శ్రీ సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలు పరిష్కరించడానికి ముందుంటామని అంగన్వాడీ కార్యకర్తలకు మట్టి ఖర్చులు కింద పదైదు వేలు, అంగన్వాడి కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద లక్ష రూపాయలు ఆయమ్మలకి 40 000 వేలు ,అంగన్వాడి టీచర్లో వయోపరిమితిని 60 నుంచి 62 పెంచుతామని ప్రకటించడం జరిగింది. కానీ గత ప్రభుత్వంలోని హామీలు ఇవ్వడం జరిగింది. హామీలను అమలుపరుస్తూ వేతనాలు పెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాల నాయకులను పిలిచి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఏఐటీయుసీగా డిమాండ్ చేస్తున్నాము ఈ సమావేశం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్యా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ప్రభావతి జిల్లా కోశాధికారి అరుణ ప్రాజెక్టు లీడర్లు రమాదేవి ఝాన్సీ సరస్వతి రాధమ్మ జ్యోతి సుజాత నీరజ కస్తూరమ్మ, షర్మిల ప్రాజెక్టు లీడర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా మునిరాజులు

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేర్ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది మునిరాజులు నియమితులయ్యారు మంగళ వారం పలమనేరు మున్సిపల్ కమిషనర్ నియామక పత్రం అందించారు. ఈయన మూడు సంవత్సరాలు స్టాండింగ్ కౌన్సిల్ గా విధులు నిర్వహిస్తారు. ప్రతినెల ఈయనకు మున్సిపల్ కి సంబంధించిన కేసులన్నీ ఈయన వాదిస్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరించిన పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి అలాగే పలమనేరు మున్సిపల్ చైర్పర్సన్కు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు నాకు ఈ నమ్మకం నుంచి ఈ పదవి అందించిన వారికి మరియు పదవి రావడానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. తమ శక్తి వంచన లేకుండా మంచి సేవలు అందిస్తానని తెలిపారు. పలమనేరు న్యాయవాదులు ఆయనకు ఈ పదవి రావడంతో ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

మరణించిన వారి పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించాలి

పారదర్శకమైన ఓటరు జాబితా తయారు చేయాలి

పలు రాజకీయ పార్టీ నేతలు విన్నపం

విశాలాంధ్ర-చిత్తూరు: ఓటర్ జాబితా నుంచి మరణించిన వారి పేర్లను తొలగించి పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించాలని పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు విజ్ఞప్తి చేశారు.మంగళవారం జిల్లా సచివాలయం లోని డి ఆర్ ఓ సమావేశ మందిరంలో జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ల ప్రతినిధులతో డి ఆర్ ఓ మోహన్ కుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పారదర్శక ఓటర్ల జాబితా తయారీకి ఈఆర్ఓ లు, ఏఆర్ఓ లు, బిఎల్ఓ లు చర్యలు చేపడుతున్నారని, ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎపిక్ కార్డుల ను ఆధార్ అనుసంధానం చేసే ప్రక్రియ వేగవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమ నిబంధనలు, చట్టాలలో అవసరమైన మార్పు చేర్పులు చేపట్టడానికి రాజకీయ పార్టీల నుండి సూచనలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఓటరు నమోదు ప్రక్రియ నిరంతరం కొనసాగుతున్నదని, మరణించిన వారి ఓటును కుటుంబ సభ్యులకు నోటీస్ అందించి తొలగిస్తున్నామన్నారు. ఒక ఓటరు రెండు నియోజకవర్గాలలో ఓటు హక్కు కలిగి ఉన్నట్లు గుర్తించినట్లైతే బి ఎల్ ఓ ల ద్వారా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ స్టేషన్ ల రేషనలైజేషన్ చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో ఫారం 6, 7, 8 కింద 8,268 దరఖాస్తులు అందగా 4,933 దరఖాస్తులు పరిష్కరించామని, మిగిలినవి త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశానికి చిత్తూరు పలమనేరు నగరి కుప్పం ఆర్డీవోలు శ్రీనివాసులు భవాని, భవాని శంకరి, శ్రీనివాసులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులైనట టిడిపి ప్రతినిధి వి.సురేంద్ర కుమార్,బి జె పి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు,వై ఎస్ ఆర్ సి పి ఎన్.ఉదయ్ కుమార్,జనసేన పార్టీ ప్రతినిధి యశ్వంత్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి బాల సుబ్రహ్మణ్యం,బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి బి.లోకనాథం, సిపిఐ ప్రతినిధి వి.గంగరాజు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ పరదేశి ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ వాసుదేవన్ అధికారులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జన జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతిలో ఈ నెల 23వ తేదీ నిర్వహించ నున్న రాయలసీమ మాలల సింహగర్జన సభ ను జయప్రదం చేయా లని జైభీమ్ ఆర్మీ వ్యవ స్థాపకులు పులి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. మాలల సింహగర్జన సభ కరపత్రాలను మంగళవారం శ్రీకాళహస్తిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పులి శ్రీకాంత్ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ సభ నిర్వహిస్తున్నామన్నారు. మాలలు అందరూ ఈ సభలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నేతలు నారాయణ, నాగరాజు, పోతల చంద్ర, రోడ్డ గోపి, పసల బాలాజీ, పెరిమిడి రఘు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర-చిత్తూరు: అంగన్వాడి కార్యకర్తలకు తక్షణమే వేతనాల పెంచడంతోపాటు సమస్యలను పరిష్కరించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య అంగన్వాడి కార్యకర్తల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ లు డిమాండ్ చేశారు. మంగళవారం అంగన్వాడి కార్యకర్తల జిల్లా సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అంగన్వాడి కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ లు ఆందోళన శిబిరాల వద్దకు వచ్చి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడి కార్యకర్తల సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది హామీ ఇచ్చారని, అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్న ఇంతవరకు అంగన్వాడి లగురించి పట్టించుకోలేదని ఆరోపించారు. వెంటనే అంగన్వాడి కార్యకర్తల వేతనాలు పెంచడంతోపాటు, పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నేతలు పలువురు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులకు బీపీ, షుగర్ పరీక్షలు

విశాలాంధ్ర-కార్వేటి నగరం: కార్వేటినగరంలోని వృద్ధాశ్ర మంలో మంగళవారం ఉద యం మండల వైద్యాధికారి డాక్టర్ భువనేశ్వర్ ఆధ్వర్యం లో వృద్ధులకు షుగర్ బీపీ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కత్తెరపల్లి పీఎస్సీ డాక్టర్ మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ ఆహారపు అలవాట్లు గురించి వివరించారు. అనంతరం ఉచితంగా వృత్తులకు మందులు పంపిణీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ గౌరీ, కవిత,, సరస్వతి,, శ్రీదేవి, సూపర్వైజర్ ప్రకాష్, వృద్ధులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ ఎం ఆర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాసపురం పంచాయతీ పార్కులో మహిళలకు, వృద్ధు లకు సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎస్పీ టీ.హర్షవర్ధన్ రాజు వారి ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం శ్రీనివాసపురంలో ఎంఆర్ పల్లి పోలీసులు సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా స్థానిక మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎమ్మార్ పల్లి సిఐ టి.చిన్న గోవిందు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు నుంచి అప్రమత్తంగా ఉండాలని,వాట్సాప్ లలో టెలిగ్రామ్ లో ఎటువంటి లింక్స్ క్లిక్ చేయరాదని వ్యక్తిగత వివరాలు షేర్ చేయకూడదని అదేవిధంగా అపరిచిత వ్యక్తులు నుంచి ఎటువంటి అనుమానం ఉన్న వెంటనే పోలీస్ వారిని సంప్రదించాలని కోరారు.అంతే కాకుండా మహిళల కోసం శక్తి యాప్ 100/1930 కాల్ చేయవచ్చని తెలిపారు.

థ్యాంక్స్... చంద్రబాబు సార్!

తెలంగాణ చట్టసభ సభ్యులకి టీటీడీ దర్శనాలివ్వడంపై మంత్రి సురేఖ హర్షం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై తిరుమల శ్రీవారి దర్శనం కల్పించేందుకు అనుమతించనున్నట్లుగా ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ థ్యాంక్స్ చెప్పారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ నేతల సిఫార్సు లేఖలపై ఆదివారం, సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉంటాయని టీటీడీ వెల్లడించింది. బుధవారం, గురువారం ప్రత్యేక ప్రవేశ దర్శనాలు(రూ.300) ఉంటాయని తిరుమల తిరుపతి దేవస్థానం తెలిపింది. నిర్దేశిత రోజుల్లో ప్రజాప్రతినిధులకు సంబంధించి ఒక లేఖ స్వీకరిస్తామని వెల్లడించింది. మార్చి 24 నుంచి అమలు చేయనున్నట్లు టీటీడీ వెల్లడించింది. ఒకరికి ఒక సిఫార్సు లేఖను మాత్రమే 6 మందికి మించకుండా స్వీకరించడం జరుగుతుందని టీటీడీ వెల్లడించింది. తిరుమలలో అందుబాటులో ఉన్న వసతి సౌకర్యాలను, ఇతర భక్తుల దర్శన సమయాలను దృష్టిలో ఉంచుకుని సుదీర్ఘంగా చర్చించి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా టీటీడీ వెల్లడించింది. టీటీడీ తాజా ఉత్తర్వులపై ఏపీ సీఎం ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టిటిడి ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరిలకి సురేఖ ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయంలో నిత్యం టీటీడీ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపిన తెలంగాణ నుంచి టీటీడీ ఓఎస్డీగా ఉన్న గణేష్ కుమార్కి మంత్రి అభినందనలు తెలిపారు.

పది వేల రూపాయల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-వెంకటగిరి: ఇటీవల బైక్ ఆక్సిడెంట్ లో గాయపడి ఎడమ కాలు విరిగి ఆర్థిక ఇబ్బందులో వున్న రాచకొండ హేమ స్వరూప్ జెట్టికి పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన కవచ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ గుండు మనోజ్ కుమార్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీరు పెద కుటుంబంలో వున్న రాచకొండ హేమ స్వరూప్ జెట్టి ఆర్థిక ఇబ్బందులో వున్నాడని అతనికి తండ్రి దూరమైనందునా తల్లి లావణ్య కులీ పని చేసుకొని కుటుంబ బారాని మోస్తునాదని తెలియజేశారు. ఈ విషయంను తన దృష్టికి తీసుకు రాగా ప్రముఖ న్యాయవాది కవచ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ గుండు .మనోజ్ కుమార్ బాధిత కుటుంబానికి పది వేల రూపాయాలు ఆర్థిక సహాయం అందజేశారు భవిష్యత్తులో కూడా అ కుటుంబానికి ఎళ్ల వేళల అండగా వుంటాం తెలిపారు. ఈ కార్యకమంలో ట్రస్ట్ సభ్యులు మునిరాజ, పల్లిపాటి సుబ్రమణ్యం, బద్రి, వంశీ, రిజ్వాన్ బాష,తదితరులు పాల్గొన్నారు.

తిరుచానూరులో వేలం ప్రక్రియ వాయిదా

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీలో జరగాల్సిన ప్రైవేటు టూరిస్టు బస్టాండు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు ఈనెల 19వ తేదీన బుధవారం జరగాల్సిన వేలం ప్రక్రియను కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్టు ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి మాధురి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి తిరుమల పర్యటన వున్నందున పంచాయతీలో జరిగే వేలం ప్రక్రియ నిర్వహణకు అవసరమైన పోలీసు బందోబస్తు ఇవ్వలేమని సంబంధిత పోలీసు శాఖ అధికారులు తెలియపరచడంతో వాయిదా వేసినట్టు ఆమె ప్రకటనలో తెలిపారు. అయితే వేలం ప్రక్రియ ఎప్పుడు నిర్వహిస్తారన్న సమాచారం ఆ ప్రకటనలో తెలియపరచలేదు.

కార్యకర్తలకు టిడిపి అండగా ఉంటుంది

- టి.ఎం.బాబు నాయుడు

విశాలాంధ్ర-కుప్పం: ప్రమాదవశాత్తు మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చంద్రయ్య కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదుకొన్నారని మండల పార్టీ అధ్యక్షులు టి.ఎం.బాబు నాయుడు తెలిపారు. 100 రూపాయల సభ్యత్వం నమోదు చేసుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త చంద్రయ్య కుటుంబానికి ఇన్సూరెన్స్ రూపంలో ఐదు లక్షల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం నారా లోకేష్ బాబు గారి సౌజన్యంతో ఇవ్వడం జరిగింది అని అన్నారు. అందుకు చంద్రయ్య కుటుంబం వారి భార్య పిల్లలు చంద్రబాబు నాయుడు కి, లోకేష్ బాబు కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలపడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో తెదేపా నేతలు చంద్రరెడ్డి, గోవిందస్వామి, సుబ్బు, మంజు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సబ్ పోస్ట్‌మాస్టర్ అరెస్ట్

విశాలాంధ్ర-చౌడేపల్లి: చౌడేపల్లి గ్రామంలో పోస్ట్ ఆఫీస్ వద్ద, ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న సబ్ పోస్ట్‌మాస్టర్ బి.భాస్కర్ నాయక్‌ని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం పుంగనూరు కోర్టులో ప్రవేశపెట్టడం జరిగింది. బి.భాస్కర్ నాయక్ 2019 సంవత్సరంలో చౌడేపల్లి పోస్ట్ ఆఫీస్ లో సబ్ పోస్ట్‌మాస్టర్‌గా విధులు నిర్వహించారు. ఆ సమయంలో ఖాతాదారులకు సంబంధించిన నగదు సుమారు ఒక లక్ష రూపాయలు దుర్వినియోగం చేశారు. ఆ విషయంగా 2024వ సంవత్సరంలో పోస్టల్ డిపార్ట్మెంట్ వారు క్రిమినల్ కేసు కోసం కంప్లైంట్ ఇచ్చినందున ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడమైనది. కేసు విచారించి మంగళవారం బి.భాస్కర్ నాయక్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు అభినందనీయం

ఎమ్మార్పిఎస్ నాయకులు

విశాలాంధ్ర-చంద్రగిరి: మహాజన నేత, బడుగు బలహీనుల ఆశా జ్యోతి, ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య మందకృష్ణ మాదిగ ఆదేశాల ప్రకారం ఈ రోజు ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు, ఏఎంస్పి నియోజకవర్గ ఇంచార్జి బోయనపల్లి రవి మాదిగ ఆధ్వర్యంలో చంద్రగిరి కేంద్రంగా క్లాక్ టవర్ వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, వర్గీకరణ కోసం అమరులైన వారికీ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మార్పిఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ, మాదిగ లాయర్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ సంగీతం రామూర్తి మాదిగ హాజరైనారు. ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ మాట్లాడుతూ ఎండిఏ కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎలక్షన్స్ ముందు ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పడం జరిగింది. నిన్నటి సోమవారం రాష్ట్ర క్యాబినెట్ లో ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ కొరకు ఏర్పాటు చేసిన రాజీవ్ రంజాన్ మిశ్రా ఏక సభ్య కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ ను, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై క్యాబినెట్ మంత్రులతో చర్చించి ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర యూనిట్ గా అమలు చేయాలని సి ఎం చంద్రబాబు నాయుడు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఎస్సి గ్రూప్ 1 లో రెల్లి ఉపకులాల కు 1 శాతని, గ్రూప్ 2 లో మాదిగ ఉప కులాలకు 6.5 శాతని, గ్రూప్ 3 లో మాల ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ కల్పించాలని క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు, సామాజిక న్యాయ సిద్ధాంతాన్ని అమలు చేస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు, క్యాబినెట్ మంత్రులకు, ఎమ్మార్పిఎస్ తిరుపతి జిల్లా పక్షాన కృతజ్ఞతలు, అభినందనలు తెలియచేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగ సీనియర్ నాయకులు రిటైడ్ టీచర్ సంగీతం గోవిందయ్య మాదిగ, కాగితాల వరముని మాదిగ, ఇరపాలపాటి బాలాజీ మాదిగ, విసిరిపాటి శంకర్ మాదిగ, బోదేద్దుల సుబ్రమయ్య మాదిగ , గ్రామ కమిటీ అధ్యక్షులు కుప్పటూరి మండేరావు మాదిగ, రాయాలపురం సర్పంచ్ పైడిపాటి వెంకటయ్య మాదిగలు పాల్గొన్నారు.

ఉచిత బిఎండి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

డాక్టర్ సుకుమార్

విశాలాంధ్ర-తిరుపతి : స్థానిక రెడ్డి రెడ్డి కాలనీలోని సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత బి.ఎం.డి. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగు తుందని నిర్వహించడం జరుగుతుందని సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బద్దెల సుకుమార్ మంగళవారం తెలియజేశారు. ఇం టా స్ ఫార్మా కంపెనీ (ముంబై) వారి ఆధ్వర్యంలో ఉచిత ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ శిబిరంలో ఉచిత సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కల్తీ లేని బెల్లం తయారీ

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల గ్రామాలలో చెరుకు రైతులు బెల్లం తయారీలో నిమగ్నమయ్యారు మండలంలో చెరుకును క్రషర్‌లో గానుగ ఆడించి బెల్లాన్ని తయారు చేస్తున్నారు గానుగ కష్టతరమైన పని కాబట్టి కొంతమంది చెరుకును ఫ్యాక్టరీలకు వేసి చేతులు దులుపుకునేవారు. ఫ్యాక్టరీ వారు గిట్టుబాటు ధర ఇవ్వక, రవాణా ఖర్చు ఎక్కువగా ఉండటం, సకాలంలో చెక్కులు అందక రైతులు నానా ఇబ్బందులు పడేవారు ఇప్పుడు తమకు తాముగా బెల్లాన్ని తయారు చేసుకుంటున్నారు. స్వచ్ఛమైన బెల్లం ఈ మధ్యకాలంలో మచ్చుకైనా కనపడేది కాదు. ఒకవేళ దుకాణాలలో బెల్లం దొరికిన అది పంచదారతో కలిపి ఉన్న బెల్లం కావడం మూలాన వినియోగదారులు కొనడానికి ఇబ్బంది పడేవారు, ఇటువంటి పరిస్థితులలో మండలంలో చెరుకును పండించి గానుగల్లో బెల్లం ఆడిస్తున్నారు. ఈ రైతులకు బెల్లానికి సరిపడా గిట్టుబాటు ధరలను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

డాక్టర్ రవిరాజుకు ఘన సన్మానం

- శ్రీ వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ సంపూర్ణ సహకారం

విశాలాంధ్ర-తిరుపతి : ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా(ఎలక్ట్)బాధ్యతలు చేపట్టనున్న డాక్టర్ రవి రాజును, తిరుపతి శ్రీ వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివరెడ్డి, ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, కోఆర్డినేటర్ గంటా చంద్రమోహన్, సభ్యులు రామచంద్ర రాజు, 302 డిస్టిక్ కార్యదర్శి మునికృష్ణ, తణుకు వాకర్స్ అధ్యక్షులు రామచంద్రరాజు, పాస్ట్ వైస్ ప్రెసిడెంట్ లు సుధాకర్ రెడ్డి, కోనేటి రవిరాజులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పుత్తూరు వాకర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రవిరాజును మర్యాదపూర్వకంగా కలసి సత్కరించారు. త్వరలో తిరుపతి పుత్తూరులో జరిగే ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ సదస్సులకు తమ వంతు సంపూర్ణ సహకారం అందించనున్నట్లు శ్రీ వినాయక సాగర్ వాకర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ వాకర్స్ సభ్యులు సంతోషంగా, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. తనను సత్కరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తన పదవీకాల సమయంలో సభ్యుల ఐక్యతకు, వాకర్స్ నిర్మాణాలకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. వాకర్స్ సభ్యుల సంక్షేమ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుంటామన్నారు.

ఒంటి పూట బడులు బేఖాతార్

- రోజంతా పని చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు

- పట్టించుకోని విద్యాశాఖాధికారులు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ఎండల తీవ్రత దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు శనివారం మార్చి 15 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే పాఠశాలల పని వేళల్లో మార్పులు చేస్తూ విద్యాశాఖ తాజాగా ప్రకటన జారీ చేసింది. ఉదయం 8 గంటలకు బదులుగా ఉదయం 7.45 గంటలకే పాఠశాలల్లో మొదటి గంట కొట్టాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు సూచించారు. 12:30 గంటలకు లోపు ఒంటి పూట బడులు నిర్వహించాలని ప్రభుత్వ ఉత్తర్వులు జార్జి చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులను బేఖాతాలు చేస్తూ మండలంలోని ప్రైవేటు పాఠశాల యాజమాన్యం మంగళవారం యధావిధంగా రోజంతా ప్రైవేటు పాఠశాల నిర్వహణ జరుగుతున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు నిమ్మకి నీరెత్తినట్లు వ్యవహరించడం మండలంలో చర్చనియాంశంగా మారింది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఈ ఉత్తర్వులు తప్పనిసరిగా పాటించాలని పేర్కొంది. అయితే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు జరుగుతున్న కేంద్రాలలో మాత్రం విద్యార్థులకు సాయంత్రం వరకు ప్రత్యేక తరగతులు కొనసాగనున్నాయి. పదో తరగతి పరీక్ష కేంద్రాలున్న బడుల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యార్థులకు తరగతులు నిర్వహించనున్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఎప్పటి నుంచో అమలు చేస్తున్న ఒంటి పూట బడులు నిర్వహణ మండలంలో అమలుకు నోచుకోవడం లేదు. అయితే ఈ ఆదేశాలకు భిన్నంగా మండల కేంద్రంలో గల ప్రైవేటు పాఠశాలలు సాయంత్రం వరకు నిర్వహించడం గమనార్హం. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం అంటీఅంటనట్టు వ్యవహరించడం విడ్డూరంగా ఉంది. ఈ తంతు ప్రతి ఏడాది జరుగుతున్న పట్టించుకోకపోవడంలో ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం రేకుల షెడ్డు లో నిర్వహించడంలో చిన్న పిల్లలు సొమ్మసిల్లి పోయే స్థితి ఉన్నది. విద్యార్థుల ఆనందాన్ని హరిస్తున్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యంపై జిల్లా అధికారులు స్పందించి పిల్లలకు వేసవి ఉపశమనాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ యాజమాన్యానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఓవైపు విమర్శలు వెల్లువిరుస్తున్నాయి. ప్రభుత్వం అమలు చేసిన నిబంధనలను ఉల్లంఘిస్తూ భేఖాతర్ చేయడం ఏమిటి అని ప్రశ్న తలెత్తుతున్నది. ఒంటి పూట బడుల నిర్వహణలో తక్షణమే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

టిటిడికి రూ.1.23 కోట్లు విరాళం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: టిటిడికి చెందిన ఎస్వీ అన్నదానం,ఎస్వీ ప్రాణదానం, ఎస్వీ విద్యాదానం విభాగాలకు మంగళవారం రూ.1.23 కోట్లు విరాళం అందింది.కర్నాటక రాష్ట్రం బళ్ళారికి చెందిన శ్రీనివాస కన్స్ట్రక్షన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు ఈ మేరకు డిడిలను తిరుమలలోని క్యాంపు కార్యాలయంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి కి అందజేశారు. విరాళం వివరాలు ఇలా ఉన్నాయి. రూ. 1,01,11,111 విరాళాన్ని ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్ కు, రూ.11,11,111 విరాళాన్ని ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్ కు, రూ. 11,11,111 విరాళాన్ని ఎస్వీ విద్యాదానం ట్రస్ట్ కు సదరు సంస్థ ప్రతినిధులు డిడిలను అందజేశారు. ఈ సందర్భంగా దాతలను టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి అభినందించి సత్కరించారు.

వైభవంగా చక్రస్నానం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలో శ్రీ అళఘునాథ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి అమ్మ వార్లకు విశేష అలంకరణ ఏర్పాటు చేసి వసంతోత్సవం, మాడవీధి ఉత్సవం నిర్వహించారు. అనంతరం పాలు పెరుగు, తేనె, సుగంధ ద్రవ్యాలతో తిరుమంజనం తదుపరి పుష్కరిణిలో చక్రస్నానం, మహా పూర్ణాహుతి ,పూజా కార్యక్రమాలను అర్చకులు వైభవంగా నిర్వహించారు. భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

విశాలాంధ్ర -తిరుమల కల్చరల్: తిరుపతికి చెందిన కేవీస్పీ టాకీస్ చైర్మన్ కేతన్ శివ ప్రీతమ్ టీటీడీ ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు మంగళవారం రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు విరాళం డీడీని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి తిరుమలలోని ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా దాతను అదనపు ఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

హౌసింగ్ ఇంటి స్థలం కోసం దరఖాస్తులు ఆహ్వానం

- కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి: నగరంలో ఇంత వరకు ఎటువంటి హౌసింగ్ స్కీమ్ లో లబ్ధిపొందని అర్హులైన లబ్ధిదారుల నుండి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 31 వ తేదీలోపు దగ్గరలో ఉన్న వార్డ్ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇంతవరకు ఏటువంటి హౌసింగ్ స్కీమ్స్ లో అంటే, టిట్కో హౌసింగ్, నవరత్నాలు హౌసింగ్, దామినేడు, పాడిపేట, బాలాజీ డైరీ, తనపల్లి, వికృతమాల,తో పాటు ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించికున్న లబ్ధిదారులు కాకుండా, మిగతా వారు అర్హులని తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల నుండి డిమాండ్ సర్వే ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు, లబ్ధిదారులు మీ దగ్గరలో ఉన్న సంబంధిత వార్డు సచివాలయం లో అమెనిటి సెక్రెటరిని కలసి, లబ్ధిదారుల భార్య, భర్త ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, కులం సర్టిఫికెట్, 3 లక్షల లోపు ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ సమర్పించాలని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

నాటుసారా నిర్మూలనకు 'నవోదయం 2.0' పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా కలెక్టరు కార్యాలయములో కలెక్టరు, జిల్లా ఎస్పీ అద్యక్షతన నాటుసారా నిర్మూలన కొరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ప్రవేశపెట్టిన 'నవోదయం 2.0' పోస్టర్ ను జిల్లా జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు ఆవిష్కరింప జేశారు. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టరు, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఫారెస్టర్, డిఆర్డిఏ, డిఎంహెచ్ఓ శాఖలకి మండల స్థాయి, గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు, గ్రామస్యభలు, అవగాహన కార్యక్ర మాల ద్వారా, దశల వారీగా నాటు సారా నిర్మూలన చేయుటలో ఎక్సైజ్ శాఖలో సమన్వయం చేసుకొంటూ వారికి పూర్తి సహకారము అందించాలని, ప్రత్యేక ముగా తహశీల్దార్లు నాటుసారా నేరస్తులపై బైండ్ ఓవర్ కేసులను నమోదు చేసి లక్ష రూపాయాల జరిమానా లేదా జైలు శిక్ష అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ పోలీసు వారి పూర్తి సహకారం అందిస్తూ రాబోయే మూడు నెలలలో తిరుపతి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించాలన తీర్మానించి క్రింది స్థాయి సిబ్బందికి తగు ఆదేశాలను జారీ చేశారు. జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ మాట్లాడుతూ అన్ని శాఖల వారు ఎక్సైజ్ శాఖలో సమన్వయం చేసుకొంటూ ఈ నాటు సారా నిర్మూలనలో భాగస్తులు కావాలని, ముఖ్యంగా ఆరోగ్య శాఖ, డిఆర్డిఏ శాఖ నాటు సారా నేరస్తులకు పునరావాసము కల్పించి వారిలో పరివర్తన

తీసుకురావాలని ఆకాంక్షించారు. తదుపరి ఎక్సైజ్ అసిస్టంట్ కమిషనర్ శ్రీనివాసాచారి నాటు సారా నిర్మూలన కొరకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి విస్తృతంగా దాడులు చేసి, అవసరమైన యెడల పిడి యాక్ట్ పెట్టి నేరస్తులను నాటు సారా ప్రవృత్తి నుండి బయట పడేలా చేయాలని సూచించారు. తిరుపతి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంటు నాగమల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ నవోద యం 2.0 కార్యక్రమాన్ని 5 దశలలో అమలుపరచి, ఆయా దశలలో సంబందిత శాఖల వారి పూర్తి సహకారాన్ని అందించి, జిల్లాలో నాటు సారాను సమూలంగా నిర్మూలించి తిరుపతి జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని కోరారు.

శ్రీసిటీని సందర్శించిన

నేషనల్ డిఫెన్స్ కళాశాల అధికారుల బృందం

విశాలాంధ్ర-సత్యవేడు: భారతదేశ పారిశ్రామిక వృద్ధి, మౌళిక సదుపాయాలు,ఆర్థికాభివృద్ధిపై అధ్యయనంలో భాగంగా న్యూఢిల్లీలోని నేషనల్ డిఫెన్స్ కాలేజ్కు చెందిన 17 మంది సభ్యుల ప్రతినిధి బృందం మంగళవారం శ్రీసిటీని సందర్శించింది. మేజర్ జనరల్ సి.పి.సంగ్రా, ఏవిఎస్ఎం వైఎస్ఎం (రిటైర్డ్) నేతృత్వంలో భారత సాయుధ దళాల ఉన్నతాధికారులు,విదేశీ ప్రతినిధులతో సహా విచ్చేసిన బృందానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ ఏకీకృత వ్యాపారానుకూల వాతావరణం, ప్రపంచ పెట్టుబడు లకు అనువైన గమ్యస్థానం, భారతదేశ తయారీ మరియు లాజిస్టిక్స్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల లో భాగస్వామ్యం గురించి ఆయన వారికి వివరించారు. పారిశ్రామిక కేంద్రం ప్రత్యేకతలను వివరిస్తూ, ఇక్కడి ప్రపంచశ్రేణి మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక వసతులు, నైపుణ్యాభివృద్ధి వంటి పలు కార్యక్రమాలు శ్రీసిటీని స్థిరమైన వృద్ధి,సామాజిక ఆర్థిక పురోగతికి ఒక నమూనాగా మార్చిందని పేర్కొన్నారు. విస్తృతమైన ఉపాధి అవకాశాల కల్పన, మహిళా సాధికారతకు తోడ్పాటు, వివిధనైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ ద్వారా ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా పరిగణించబడే ఈ ప్రాంతంలో శ్రీసిటీ ఎలాంటి మార్పులు తెచ్చాయో వివరించారు.శ్రీసిటీ పారిశ్రామిక విధానం, సులభతరం వ్యాపారం, లాజిస్టిక్స్ సామర్థ్యం, సామాజిక వసతులు,భద్రత తదితర అంశాలపై ప్రతినిధి బృందం చర్చలు జరిపింది. శ్రీసిటీ ప్రణాళికాబద్ధ అభివృద్ధి నమూనాను ఈ సందర్భంగా వారు ప్రశంసించారు. భారత అంతరిక్ష పరిశోధన, డిఫెన్స్ రంగాలతో సహా పలు జాతీయ ప్రాజెక్టులకు సహకారం అందించడంలో శ్రీసిటీ పరిశ్రమల కీలక పాత్రను అభినందించారు. పర్యటనలో భాగంగా శ్రీసిటీ పరిసరాలతో పాటు కోల్గేట్, పెప్సీ పరిశ్రమలను వారు సందర్శించారు. వికసిత్ భారత్ లక్ష్యంగా శ్రీసిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను స్లాగిస్తూ, ఇక్కడ క్రమశిక్షణ అద్భుతమంటూ టీమ్ లీడర్ ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ పర్యటన కోఆర్డినేటర్లుగా ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జి.శ్రీనివాసులు, కొంతమంది సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

చిత్రకళను ప్రపంచానికి తెలియచేయడమే నా ఉద్దేశం: మంచు విష్ణు

విశాలాంధ్ర-చంద్రగిరి: చిత్రకళను ప్రపంచానికి తెలియజే యడమే తన లక్ష్యమని ప్రో చాన్సులర్ మంచు విష్ణు తెలిపారు. మంగళవారం సెంట్రల్ లైబ్రరీలో విష్ణు మంచు ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశంలో పేరెన్నిక గన్న చిత్రకారులచే బొమ్మలు వేయించడం జరిగినది. ముంబయి, చెన్నై, బరోడా, ఢిల్లీ, కలకత్తా, గుజరాత్, బెంగుళూరు, గోవా మరియు ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన చిత్రకారులు తమ చిత్ర కళానైపుణ్యాలతో చిత్రాలు గీశారు.యంబియు ప్రో ఛాన్సలర్ మంచు విష్ణు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహించబడింది. గత పది సంవత్సరాలుగా దేశంలో పేరెన్నిక గన్న చిత్రకారులందరూ విష్ణు మంచు ఆర్ట్ ఫౌండేషన్ కార్యక్రమం లో పాల్గొని అద్భుతమైన తమ చిత్ర కళానైపుణ్యాన్ని ప్రదర్శించారు. మంచు విష్ణు మాట్లాడుతూ ఈ చిత్రాలు అమూల్యమని ఈ చిత్ర కళను ప్రపంచానికి తెలియజేయడమే నా ఉద్దేశమని, భారతీయులలో అద్భుత నైపుణ్యం కలిగిన చిత్రకారులు ప్రపంచంలో ఎవరికీ తీసిపోరని వచ్చిన చిత్రకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మోహన్ బాబు విశ్వవిద్యాలయ ఛాన్సలర్ డాక్టర్ మోహన్ బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు వినయ్ మహేశ్వరి, ప్రొ. వోస్ట్ డాక్టర్ నాగరాజ రామరావ్, వైస్ ఛాన్సలర్ ప్రొ. కరుణాకరన్ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సారథి, డిఎఫ్ఏ రవి శేఖర్, డీన్లు, ప్రొఫెసర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో ఘనంగా సోషియల్ వర్క్ డే

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలోని పాపులేషన్ స్టడీస్ అండ్ సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ మరియు సెట్విన్ సంయుక్త ఆధ్వర్యంలో వరల్డ్ సోషల్ వర్క్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ వి యు ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే సుధారాణి విచ్చేసి మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తుకు పూర్వీకుల సమాజ సంక్షేమానికి మన పూర్వీకులు అందించే విలువలు ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు ప్రతి పౌరుడు సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని కోరారు. విభాగాధిపతి ప్రొఫెసర్ డి సాయి సుజాత మాట్లాడుతూ సోషల్ వర్క్ డే ప్రాముఖ్యతను అలాగే సంఘ సంక్షేమ కార్యకర్తల యొక్క భవిష్యత్తు కార్యాచరణ గూర్చి అలాగే భవిష్యత్తులో వారు చేయవలసిన కార్యక్రమాలు గూర్చి చర్చించుకోవడానికి మరియు సంఘ సంక్షేమ కార్యకర్తలలో గొప్ప వారిని తలచుకోవడానికి వారి సేవలను గుర్తించడానికి ఈ దినోత్సవం ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియజేసినారు. అనంతరం సెట్విన్ సీఈవో మోహన్ కుమార్ మాట్లాడుతూ సమాజ సేవలో పాల్గొనే యువతకు ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ టి చంద్రశేఖరయ్య అధ్యక్షత వహిస్తూ విద్యార్థుల చేత సోషల్ వర్క్ ప్రొఫెషనల్ ప్రమాణం చేయించారు అనంతరం వ్యాసరచన వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రీనా డాక్టర్ సునీల్ కుమార్ డాక్టర్ డి కోదండ రెడ్డి డాక్టర్ పార్థసారథి డాక్టర్ శివప్ప డాక్టర్ రంజిత్ కుమార్ డాక్టర్ రవిబాబు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.